క్లుప్తంగా

ఘనంగా వృక్షాంజనేయ స్వామి వార్షిక వేడుకలు



నకరికల్లు: స్వయంభూ శ్రీవృక్షాంజనేయస్వామి ధ్వజ స్థంభ ప్రతిష్ట వార్షికోత్సవం బుధవారం కన్నులపండువగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని అర్చకులు తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి ఆధ్వర్యంలో పంచామృతాలు, విశేష ద్రవ్యములతో అభిషేకాలు చేశారు. విశేషంగా అలంకరించి వేయి తమలపాకులతో తమలాచర్చన చేశారు. సువర్చలా సమేత వక్షాంజనేయ స్వామి వార్ల కల్యాణోత్సవం కన్నులపండువగా జరిపించారు. పలు హోమాలు, యాగాలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు సమీపగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



సత్తెనపల్లి: బృగుబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు గురువారం శంకుస్థాపన చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ధూళిపాళ్ల ది ఆంధ్ర బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ నల్లబోతు శివనారాయణ, సర్పంచ్ గండు పద్మావతి, ఎంపీటీసీ అన్నదాసు శ్రీనివాస రావు, ఈ సందర్భంగా గ్రామస్తుడు తులవ సత్యనారాయణ (హైదరాబాద్) పాఠశాలకు రూ. 20 వేల విలువగల బీరువా, 6 నుంచి 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థు లకు రూ. 40 వేలు నగదు బహుమతులు, మెమంటోలు, మధ్యాహ్న భోజన ప్లేట్లను తల్లిదండ్రులైన కీర్తిశేషులు తులవ సుబ్బయ్య, నాంచారమ్మ, భార్య కీర్తి శేషులు తులవ సామ్రాజ్యం జ్ఞాపకార్థం విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుకరించారు. ఈ సందర్భంగా తులవ సత్యనారాయణను రాయపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయభాస్కర్ రెడ్డిలు సత్కరించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

పెదకూరపాడు: మండంలోని 75 త్యాళ్లూరులో అవధూత అయోధ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, సాయినాథ, నందీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ప్రతిష్ట నిర్వహించారు. వేదపండితులు పడుచూరి శ్రీనివాసాచార్యులు, శ్రీపతి బాలకృష్ణాచార్యులు, నరహరి సురేష్‌చారీల ఆధ్వర్యంలో యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు. మండల నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలి

ఎంపీటీసీ విజయమ్మ



సత్తెనపల్లి: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపాలని పెదమక్కెన ఎంపీటీసీ యాంపాటి విజయమ్మ అన్నారు. సత్తెనపల్లి మండలం పెదమక్కెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 2022 –23 సంవత్సరానికి గాను వివిధ విభాగాల్లో స్కూల్ గేమ్స్‌కు ఎంపికై జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.వనజకుమారి, పీడీ అనిల్‌దత్త, గ్రామ నాయకులు యాంపాటి కోటిరెడ్డి, వద్దుల వేమారెడ్డి, వద్దుల రామకృష్ణారెడ్డి, రెడ్డెం తిరుపతిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

పాటిబండ్లలో గుర్తుతెలియని మృతదేహం

పెదకూరపాడు : మండలంలోని పాటిబండ్ల గ్రామ పొలాల్లో ఉన్న నరుకుళ్లపాడు పంట కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు పెదకూరపాడు ఎస్ఐ వెంకటకృష్ణారావు గురువారం తెలిపారు. మృతుడి వయస్సు 30 నుంచి 35 సంవత్సరాల్లోపు ఉంటుందన్నారు. రెండు రోజుల క్రితం మృతిచెంది ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకి తెలిసిన వారు పెదకూరపాడు పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. వీఆర్వో పునుగుపాటి శ్రీనివాసరావు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భిన్నత్వంలో ఏకత్వం మన సొంతం

- సీనియర్ సివిల్ జడ్జి నాగ వెంకటలక్ష్మీ
- ఘనంగా గణతంత్ర వేడుకలు



కోర్టులో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నాగవెంకటలక్ష్మి, జడ్జి మహ్మద్ గౌస్



మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణపతాకానికి సెల్యూట్ చేస్తున్న కమిషనర్ షమ్మీ, చల్లంచర్ల, కౌన్సిలర్లు, సిబ్బంది

సత్తెనపల్లి: మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని, ప్రపంచంలోని మరేదేశంలో లేని విధంగా వివిధ రకాల భాషలు, సంస్కృతులకు నిలయమని సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డీ.నాగవెంకటలక్ష్మీ అన్నారు. 74 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణంలోని న్యాయస్థాన భవన సముదాయాల్లో రెండుచోట్ల మువ్వన్నెల పతాకాన్ని న్యాయమూర్తులు గురువారం ఆవిష్కరించారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న న్యాయస్థాన భవన ప్రాంగణంలో సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి. నాగ వెంకటలక్ష్మి మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. తాలూకా కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రాంగణంలో ఉన్న న్యాయస్థాన భవనం పై అంతస్తులో సత్తెనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు.

ముఖ్య అతిథిగా హాజరైన సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి డీ. నాగ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మనం ఏర్పరచుకున్న రాజ్యాంగాన్ని విజయ వంతంగా అమలు చేస్తే ఈ దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకంను ఎగురవేసి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారురి లింగారెడ్డి, పలువురు న్యాయవాదులు, నాలుగు న్యాయస్థానాల సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు మువ్వన్నె పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, అచ్యుత శివప్రసాద్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కొలిమి షమ్మీ మువ్వన్నె పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, అచ్యుత శివప్రసాద్, కౌన్సిలర్లు, సిబ్బంది, పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జీవీ.సత్యనారాయణ



వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు



జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పిస్తున్న నకరికల్లు ఎస్ఐ పి.సురేష్

మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్క రించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి, ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జైబూన్‌బీ, జెడ్పీటీసీ సంకటి నాగేశ్వరమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని ఆర్డీఓ, ఏరియా వైద్యశాల, డీఎస్పీ కార్యాలయం, పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, సబ్‌ట్రజరీ, సబ్‌రిజిస్ట్రార్, ఎంఈఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అమరావతి: మండల పరిధిలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపనలతో ఘనంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మాధురి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయశ్రీ, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యాక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మేకల హనుమంతరావు పాల్గొన్నారు

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, ప్రభుత్వ పాఠశాలల్లోను గణతంత్రదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పీ.పుట్టారెడ్డి, పీహెచ్‌సీలో వైద్యురాలు పీ.రమాదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎమ్.పట్టాభిరామయ్య, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ ఒంగోలురాజు, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ ఎమ్.అరుణ జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. దమ్మాలపాడు జెడ్పీ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జి.మిరియమ్మలు పాల్గొని జాతీయజెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి.శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంకొండలో..

బెల్లంకొండ: మహనీయుల కృషికి నిదర్శనమే స్వాతంత్రమని ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలం లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో 74వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఎంపీపీ, ఎంపీడీఓ వెంకటరెడ్డి, తహసీల్దార్ నిర్మల పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిర్మల, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇన్‌చార్జ్ ఎస్ఐ సత్యనారాయణ జెండా వందనం చేశారు.

క్రోసూరులో...

క్రోసూరు: 74వ గణతంత్ర దినోత్సవేడుకలు గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు, పోలీసుస్టేషన్, అగ్నిమాపక కేంద్రం, మార్కెట్‌యార్డులో జాతీయ జెండాను ఎగురువేసి జెండా వందనం చేశారు. మండలంలోని అందుకూరు ఎంపీయూపీ పాఠశాలలో నిర్వహించిన గణతంత్రదినోత్సవానికి ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ జె.సౌభాగ్య లక్ష్మీ, జంగానవీన్, పాఠశాల హెచ్‌ఎం కృష్ణంరాజు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక క్రోసూరు వ్యవసాయమార్కెట్‌యార్డు నందు యార్డు సెక్రటరీ శంకరరెడ్డి జెండావందనం చేసారు. పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ మణికృష్ణ, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయంలో గణతం త్రదినోత్సవేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురువేసి జెండా వందనం చేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఘనంగా గణతంత్ర వేడుకలు



మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీఓ

రాజుపాలెం: మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఏ.నళిని, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు, పీహెచ్‌సిలో డాక్టర్ కృష్ణకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ షేక్.షఫీ, రాజుపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ పులిబండ్ల అశోక్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మల్లిఖార్జునశర్మ, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ తదితరులు జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరీ చంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, జీడీసీఎంసి డైరెక్టర్ పాలువాయి ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బత్తుల సాంబశివరావు, కేదారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నకరికల్లు: గణతంత్ర దినోత్సవవేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. 74వ రిపబ్లిక్‌డే పురస్కరించుకుని జాతీయజెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేచారపు అనురాధ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.సురేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.సురేష్, ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేచారపు అనురాధ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలకు ప్రతీకగా ఏర్పడిన స్వాతంత్ర్యం అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచదేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చాక మాత్రమే మహిళలకు ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రవేశం లభించిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు డాక్టర్ షేక్.హుస్సేన్, ఏపీఓ ప్రసాద్, ఏఓ కె.దేవదాసు, సలీల్, ఆయాశాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహోన్నతమైన రోజు రిపబ్లిక్ డే



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు పోలీసు స్టేషన్‌లో గౌరవవందనం చేస్తున్న ఎస్ఐ కృష్ణారావు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు : ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఎన్నుకునే శక్తిని భారత దేశానికి గుర్తు చేసిన గొప్ప రోజు గణతంత్ర దినోత్సవమని పెదకూరపాడు శాసనసభ్యుడు నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానుల మధ్య గణతంత్ర దినోత్స వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పాత్ర మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించడంతోపాటు, అందులో పొందుపరచిన హక్కులను అనుభవించాలన్నారు.

పలు ప్రభుత్వ కార్యాలయాల్లో

గణతంత్ర వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు క్షమారాణి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహారావు, పోలీసు స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ వెంకటకృష్ణారావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ శ్రీనివాసరావు, జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం వీరాంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీఓ మాధురి, ఎంపీపీ



ఎంపీయూపీ పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



తహసీల్దార్ కార్యాలయంలో గౌరవవందనం చేస్తున్న తహసీల్దార్

పచ్చ పత్రికలకు అభివృద్ధి కనిపించదా !

- విద్యకోసం రూ.262 కోట్లు వెచ్చించాం
- ప్రతి పీహెచ్‌సీకి అత్యాధునిక వసతులతో భవనాలు నిర్మించాం
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



అచ్చంపేట: పచ్చపత్రికలకు పచ్చకామెర్లు కమ్మాయి... వారికి జరిగిన అభివృద్ధి కనిపించదు.... అబద్ధపు రాతలతో ప్రజలను అయోమయంలో పడేస్తారు.. గత మూడున్నరేళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి, గత పాతికేళ్లలో జరిగిందా.. ఇక్కడ 10 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే చెప్పుకోవడానికైనా ఒక్క శాశ్విత అభివృద్ధి పథకమైనా చేపట్టారా.. అంతకముందు మంత్రిగా ఉన్నవారైనా పట్టించుకున్నారా.. అంటూ పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తీవ్ర స్వరంతో గళమెత్తారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వాల కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది.. గత మూడేళ్లలో ఎంత అభివృద్ధి జరిగింది అనే దానిపై చర్చించడానికి ఎక్కడికైనా వస్తా... వచ్చే దమ్ము, ధైర్యం ప్రతిపక్షాలకు ఉందా అని సవాల్ విసిరారు. టీడీపీ హయంలో ఇసుకాసురల దాహానికి రోడ్లన్నీ గుంతల మయంగా మారితే తాను ఎమ్మెల్యే అయిన గత మూడున్నరేళ్లలో ప్రతి మండలంలో 90 శాతానికి పైగా నూతన రోడ్లు వేశానన్నారు. పెదకూరపాడులో రూ.8.25 కోట్లతో, అచ్చంపేటలో రూ.2.25 కోట్లు, అమరావతిలో 3.25 కోట్లు, అత్తలూరులో రూ.1.85 కోట్లు, దొడ్లేరులో రూ.2.25 కోట్లు,, మాదిపాడులో రూ.2.25 కోట్లతో కొత్తగా పీహెచ్‌సీ భవనాలను నిర్మించానన్నారు. ప్రతి గ్రామంలో రైతులభరోసా, హెల్త్‌సెంటర్లు నిర్మించినట్లు చెప్పారు. క్రోసూలో పాలిటెక్నిక్ భవన నిర్మాణంలో ఉందన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క పథకమైనా ప్రవేశపెట్టారా అని విమర్శించారు. మాదిపాడు వద్ద రూ.70 కోట్లతో కృష్ణానదిపై వంతెన నిర్మించేపనులు చేపట్టామన్నారు. పులిచింతల కెనాల్ నుండి అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాలకు సాగునీరు ఇచ్చేందుకు కృషిచేస్తున్నానన్నారు. రూ.250 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే పచ్చపత్రికలు అబద్ధపు రాతలతో ప్రజలను పక్కదోవపట్టిస్తున్నారని చెప్పారు. అహర్నిశలో ప్రజా సంక్షేమంకోసం పరితపించే సీయం జగన్‌మోహన రెడ్డిని బలపరచాలని, పెదకూరపాడు నియోజకవర్గంలో తిరిగి వైఎస్సార్ సీపీ జండా రెపరెప లాడాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సనాతన హైందవ ధర్మరక్షకుడు వేదవ్యాసుడు

అమరావతి: సకల దేవుళ్లగురించి వారి పురాణాలకు, వృతాలను, యజ్ఞాలను, దేవాతారధనలకు ఆద్యుడు, సనాతన హైందవ ధర్మరక్షకుడు వేదవ్యాసునికి ఆరాధించడానికి వ్యాస సనాతన ధర్మక్షేత్రాన్ని మండల పరిధిలోని వైకుంఠపురం భవఘ్ని ఆరామం సమీపంలో నిర్మాణం చేశారు. దైవసమానుడైన వ్యాసమహర్షిని నేడు ఈ జగత్ మరిచిపోయే పరిస్థితుల్లో నేడు ఈ పవిత్ర కృష్ణానది తీరాన వ్యాసభగవానుని ఆరాధించడానికి భక్తులకు అందుబాటులోకి తేవటానికి 2019వ సంవత్సరం జూన్ 13వ తేదీన వ్యాస సనాతన ధర్మక్షేత్రానికి పూజ్య భవఘ్నిగురుదేవులచే శంఖుస్థాపన నిర్వహించడం జరిగింది. పవిత్ర కృష్ణానదీ తీరాన సువిశాల ప్రదేశంలో మూడు అంతస్తులుగా నిర్మాణం చేసిన ఈ వ్యాస సనాతన ధర్మక్షేత్ర ఆలయంలో సెల్లార్‌లో భగవాన్ వేదవ్యాసుల వారి భోదనలు ఆయన మానవళికి అందించిన పురాణాలు, గ్రంథాలతో పాటు ఆయన ఈవతార విశిష్టతను వివరించే విధంగా ఫొటో, ఎంబోజింగ్ చిత్రాలతో గ్యాలరీ ఏర్పాటు చేశారు. అలాగే భగవాన్ వేదవ్యాపులు రచించిన గ్రంథాలతో కూడిన డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభమై ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

రోగుల పట్ల సేవా భావంతో మెలగాలి

వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు రామకృష్ణ



ఉత్తమ వైద్యుడు డాక్టర్ అమర్నాథ్‌ను సత్కరిస్తున్న రామకృష్ణ, రాజమోహన్‌రెడ్డి

సత్తెనపల్లి: వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల సేవా భావంతో మెలగాలని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్తా రామకృష్ణ అన్నారు. వైద్యశాలలో వివిధ విభాగాల్లో మెరుగైన సేవలందించిన వారికి వైద్యశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం అవార్డులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులుగా తాము బాధ్యతలు తీసుకున్నప్పుడు కేవలం ఆరుగురు వైద్యులు మాత్రమే ఉన్నారని ఇప్పుడు 23 మంది వైద్యులతో వైద్యశాల ఎంతో ఉన్నత స్థానంలో ఉందన్నారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ ఎస్. రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైద్యశాలకు కావాల్సిన మౌలిక వసతులన్నీ పూర్తి స్థాయిలో అందుతున్నాయని, మున్ముందు కాలంలో ఇంకా అభివృద్ధి చెందు తుందన్నారు. సూపరింటెంట్ డాక్టర్ ఈటి పోగు వెంకట్రావు మాట్లాడుతూ హాస్పటల్ పూర్తి స్థాయి డాక్టర్లతో పనిచేస్తుందని, అదేవిధంగా స్టాఫ్ నర్సులు ఎనిమిది మందిని కొత్తగా నియమించడం జరిగిందన్నారు. స్టాఫ్ నర్స్‌ల కొరత కూడా తీరిందన్నారు. ఉత్తమ వైద్యుడుగా డాక్టర్ అమర్నాథ్, ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా మేరి సుజాత, ఫిజియో థెరపీ విభాగం నుంచి జీవన్ జ్యోతిలను ఉత్తములుగా ఎంపిక చేసి సన్మా నించారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు సయ్యద్ ఖాజా, ఆర్‌ఎంఓ శోభారాణి, వైద్యులు, స్టాఫ్ నర్స్‌లు, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి భూమిపూజ

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో శివాలయం నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. గ్రామస్తులు, దాతల సాయంతో ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు శ్రీజగన్నాథస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏ.ఎస్.కె.వి.రంగారెడ్డి తెలిపారు. ఆ మేర శ్రీజగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణానికి వేదపండితుల ఆశీర్వచనాలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

మైనార్టీలంతా జగనన్న వెంటే

రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్



మాట్లాడుతున్న పెదకూరపాడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు

అమరావతి: రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలందరూ సీఎం జగనన్న వెంట ఉన్నారని అలాగే పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు వెన్నంటే ఉన్నారని రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మస్తాన్ అన్నారు. గురువారం స్థానిక పంచాయతీరాజ్ అతిథిగృహంలో పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అమరావతిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎవరో నలుగురు తాగుబోతులను అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే శంకరరావును అవమానిద్దామని ప్రయత్నించిన తెలుగుదేశం ముస్లిం నాయకుల తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమరావతి ముస్లింకాలనీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందని అర్హులైన లబ్ధిదారులు లేరని కావాలనే టీడీపీ నాయకులు కుట్రరాజకీయాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మూడున్నరేళ్ళలో ఎమ్మెల్యేగా నంబూరు శంకరరావు ముస్లిం మైనారిటీలకు ఏం చేసింది, పదేళ్ల శాసనసభ్యుడిగా పనిచేసిన కొమ్మాలపాటి శ్రీధర్ ఎంచేసింది బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. వారి సమస్యలకోసం పరిష్కరిస్తామే తప్ప కాసులకోసమో, పదవుల కోసం కక్కుర్తి పడమన్నారు. సమావేశంలో పెదకూరపాడు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు భాషా, క్రోసూరు, అచ్చంపేట మైనార్టీ నాయకుడు గఫూర్, కరీముల్లాతోపాటుగా స్థానిక ముస్లిం నాయకులు పాల్గొన్నారు.